**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 04.07.2024** **సమయం: 07.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. స్మార్ట్ సిటీ మిషన్ కింద వంద నగరాలు 90 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నాయని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ తెలిపింది.

2. జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

3. బ్రిటన్ లో ప్రధానమంత్రి ఎన్నికకు ఈరోజు ఓటింగ్ జరుగుతుంది.

4. టీ-20 క్రికెట్ ప్రపంచ విజేత భారత జట్టు కాసేపటి క్రితం ఢిల్లీకి చేరుకుంది. అభిమానులు భారత జట్టుకు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు.

-----------------

## GOVT-SMART CITY MISSION

స్మార్ట్ సిటీ మిషన్ కింద.. లక్షా 44 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో.. వంద నగరాలు అభివృద్ధి ప్రాజెక్టులలో 90 శాతం పూర్తి చేసుకున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. స్మార్ట్ సొల్యూషన్స్, అప్లికేషన్ ద్వారా పౌరులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందిస్తూ.. ప్రధాన మౌలిక సదుపాయాలు, మెరుగైన జీవన ప్రమాణాలను అందించే నగరాలను ప్రోత్సహించేందుకు 2015లో ఈ మిషన్ ను ప్రారంభించారు. కాగా మిగిలిన పది శాతం ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మరికొంత సమయం ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు, నగర ప్రభుత్వ ప్రతినిధుల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ తెలిపింది. ఈ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని మిషన్ వ్యవధిని 31 మార్చి 2025 వరకు పొడిగించినట్లు వెల్లడించింది. 19 వేల 926 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న మిగిలిన 830 ప్రాజెక్టులు కూడా పూర్తిచేసే దశలో ఉన్నాయని పేర్కొంది. (NSD)

-----------------

## JHARKHAND NEW CM-OATH

జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జార్ఖండ్ ముక్తీ మోర్చా జె.ఎం.ఎం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తారు. ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ నిన్న తన రాజీనామాను గవర్నర్ సీ.పీ రాధాకృష్ణన్ కు అందజేశారు. నగదు అక్రమ లావాదేవీల ఆరోపణల కేసులో ఈడీ అరెస్టు చేయడంతో ఈ ఏడాది జనవరి 31వ తేదీన హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. కాగా, JMM, CONGRESS, RJD శాసనసభ్యులు INDIA కూటమీ కార్యక్రమంలో హేమంత్ సోరెన్ ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. (NSD)

-----------------

## AMARNATH YATRA-JAMMU

జమ్ము భగవతి నగర్ లోని యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుండి 5వేల 696 మందితో కూడిన అమర్ నాథ్ యాత్రికుల బృందం కశ్మీర్ కు బయలుదేరింది. 219 వాహనాల్లో భారీ భద్రత నడుమ యాత్ర కొనసాగుతోంది. కాగా, రెండు భాగాలుగా ఈ బృందం బాల్తాల్ బేస్ క్యాంప్,

పహల్ గాం బేస్ క్యాంపు చేరుకుంటుంది. అటు నుంచి కశ్మీర్ హిమాలయాల్లోని పవిత్ర గుహల గుండా ప్రయాణం  చేస్తుంది. (NSD)

-----------------

## UK ELECTIONS

బ్రిటన్ నూతన ప్రధానిని ఎన్నుకునేందుకు దేశవ్యాప్తంగా ఈరోజు ఎన్నికలు జరగనున్నాయి. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12గంటల 30 నిమిషాలకు ప్రారంభమయ్యే ఎన్నికలు రేపు ఉదయం 3గంటల 30 నిమిషాలకు ముగుస్తాయి. ఓటింగ్ మిగిసిన వెంటనే ఎన్నికల లెక్కింపు చేపడతారు. కన్జర్వేటివ్ పార్టీకి చెందిన రిషి సునాక్, లేబర్ పార్టీకి చెందిన సర్ కెయిర్ ల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. కాగా, గత 20 నెలల రుషి సునాక్ పాలనకు ఈ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తీర్పును ఇస్తారోఅన్న ఆసక్తి నెలకొంది.        (NSD)

-----------------

## EC-MAHA ASSEMBLY ELECTIONS

మహారాష్ట్రలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ – 2024 నిర్వహిస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో పెద్ద హౌసింగ్ సొసైటీలలో బూత్ ల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. బూత్ స్థాయిలో అర్హులైన ఓటర్ల పేర్లను అప్ డేట్ చేయడంతో పాటు సొసైటీలను వదిలి వెళ్ళిన వారి పేర్లను ఓట్ల పట్టికలనుండి తీసివేస్తారు. హౌసింగ్ సొసైటీల్లో ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు కోసం సొసైటీ పోలింగ్ కేంద్ర స్థాయి అధికారిని సంప్రదించవలసి ఉంటుంది. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా కూడా బూత్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. (NSD)

-----------------

## NEPAL-MINISTERS RESIGN

నేపాల్ ప్రధాన మంత్రి పుష్పకమల్ దహల్ ప్రచండ నేతృత్వంలోని CPN-UML పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న మొత్తం ఎనిమిది మంది మంత్రులు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంత్రులు తమ రాజీనామాలను ఈ ఉదయం ప్రధాన మంత్రి ప్రచండకు అందజేశారు. అంతకుముందు, UML ఛైర్‌పర్సన్ KP శర్మ ఓలీ UML మంత్రులను రాజీనామా చేయాలని

ఆదేశించారు. కాగా మంగళవారం ఓలీ అధ్యక్షతన జరిగిన అసెంబ్లీ సమావేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా.. 24 గంటల్లోగా ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రచండను కోరారు. దేశంలో రాజకీయ సుస్థిరతే లక్ష్యంగా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని, ప్రభుత్వానికి తన పార్టీ మద్దతు ఉపసంహరించుకోవాలని పార్టీ ఛైర్ పర్సన్ ఓలీ.. ప్రధాన మంత్రి ప్రచండకు లేఖ కూడా పంపారు. అయితే, ఇచ్చిన గడువులోగా ప్రచండ రాజీనామా చేయకపోవడంతో, UML మంత్రులందరూ తమ రాజీనామాలను ప్రధానమంత్రికి సమర్పించారు. (NSD)

-----------------

**ASSAM-FLOOD**

అస్సాంలో వరదల కారణంగా ప్రజల జీవనం అస్తవ్యస్తమైంది. రాష్ట్రంలోని 29 జిల్లాల్లో సుమారు 16 లక్షల మంది ప్రజలు ఆకస్మిక వరదలతో కొట్టుమిట్టాడుతున్నారు. గడచిన 24 గంటల్లో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది రాష్ట్రంలో వరద సంబంధిత మరణాల సంఖ్య 46కి చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 39 వేల 400 హెక్టార్లకు పైగా పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కమిషనర్లతో వరద పరిస్థితిని సమీక్షించారు. రెస్క్యూ, రిలీఫ్ కార్యకలాపాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15వ తేదీ లోపు వరద బాధితులకు నష్టపరిహారం విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సర్వే నిర్వహించాలని జిల్లా కమిషనర్‌లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రపంచ వారసత్వ ప్రదేశం కజిరంగా నేషనల్ పార్క్ లో వరదల కారణంగా 178 అటవీ చెక్‌పోస్టులు ముంపునకు గురయ్యాయి. వన్యప్రాణుల భద్రత కోసం పార్క్ అధికారులు ట్రాఫిక్ ను మళ్లిస్తున్నారు. బ్రహ్మపుత్ర, బరాక్, వాటి ఉపనదులన్నీ ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. బుర్హిదిహింగ్ నది అత్యంత ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తోంది. వరద బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 181 సహాయ శిబిరాలు, 334 సహాయ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ బృందాలను కూడా రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్స్ కోసం వినియోగిస్తున్నారు. (NSD)

-----------------

**DEFENCE-NCC**

గత నెలలో మౌంట్ కాంగ్ యాట్సే-IIకి యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (NCC) గర్ల్ అండ్ బాయ్ క్యాడెట్‌ల యాత్ర బృందాన్ని న్యూ ఢిల్లీలో జరిగిన ఒక వేడుకలో రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతికూల వాతావరణంతో పాటు అనేక అవాంతరాలను ఎదుర్కొన్నప్పటికీ క్యాడెట్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని అభినందించారు. 2022లో ఎన్‌సిసి ర్యాలీలో ప్రధానమంత్రి ప్రసంగం నుండి ప్రేరణ తీసుకోవాలని మంత్రి క్యాడెట్‌లను ప్రోత్సహించారు. ఎన్‌సిసి ఇచ్చిన శిక్షణ వల్లనే తాను దేశం పట్ల బాధ్యతను నిర్వర్తించగలుగుతున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆ ప్రసంగంలో అన్నారు.

కాగా, 27 మంది గర్ల్ అండ్ బాయ్ క్యాడెట్‌లు, ఐదుగురు అధికారులు, 17 మంది పర్మనెంట్ ఇన్‌స్ట్రక్టర్స్ స్టాఫ్‌తో కూడిన NCC మౌంటెనీరింగ్ ఎక్స్‌పెడిషన్ బృందం గత నెలలో మౌంట్ కాంగ్ యాట్సే-IIకి యాత్రను పూర్తి చేసింది. (NSD)

-----------------

**ARMY-AGNIVEER AJAY**

అగ్నివీర్ అజయ్ కుమార్ పారితోషికంపై భారత సైన్యం వివరణ ఇచ్చింది. మొత్తం చెల్లించాల్సిన మొత్తంలో, అగ్నివీర్ అజయ్ కుటుంబానికి ఇప్పటికే 98 లక్షల 39 వేల రూపాయలు చెల్లించినట్లు ఈ మేరకు ఆర్మీ సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపింది. అగ్నివీర్ పథకంలోని నిబంధనల ప్రకారం సుమారు 67 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా, ఇతర ప్రయోజనాలు, పోలీస్ వెరిఫికేషన్ తర్వాత ఫైనల్ అకౌంట్ సెటిల్‌మెంట్‌పై చెల్లిస్తామని ఆర్మీ పేర్కొంది. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నివీర్ అజయ్ కుమార్ సమీప బంధువులకు నష్టపరిహారం చెల్లించలేదని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో కొన్ని పోస్ట్ లు సర్క్యులేట్ అవుతున్న నేపథ్యంలో భారత ఆర్మీ ఈ మేరకు వివరణ ఇచ్చింది. (NSD)

-----------------

## ADVANI-APOLLO

బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ నిన్న సాయంత్రం న్యూఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, నిపుణులైన వైద్యుల పరిశీలనలో ఆయన ఉన్నారని ఆసుపత్రి ఒక ప్రకటనలో తెలిపింది.

గత వారం, వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యల కారణంగా అద్వానీ న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చేరి, మరుసటి రోజు డిశ్చార్జి అయ్యారు. (NSD)

-----------------

## REV INDIAN CRICKET TEAM-DELHI ARRIVAL

టీ20 క్రికెట్ ప్రపంచకప్ టైటిల్ విజేత భారత జట్టు ఈ ఉదయం ఢిల్లీకి చేరుకుంది. బెరిల్ హరికేన్ కారణంగా భారత జట్టు స్వదేశానికి రావడం ఆలస్యమైంది. ఇదిలా ఉండగా భారత జట్టుకు స్వాగతం పలికేందుకు క్రికెట్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. హర్షధ్వానాలతో ప్రపంచ కప్ గెలిచిన జట్టుకు స్వాగతం పలుకుతున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు కలుగకుండా ఢిల్లీ పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. ముంబైకి వెళ్లడానికి ముందు జట్టు సభ్యులు ఈ రోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలుసుకుంటారు. ఈ రోజు సాయంత్రం ముంబైలో భారత జట్టు ఓపెన్ బస్ రోడ్ షోలో పాల్గొంటుందని బీసీసీఐ సెక్రటరీ జయ్ షా తెలిపారు. సాయంత్రం 5 నుంచి 7 గంటల మధ్య నారిమన్ పాయింట్ నుంచి వాంఖడే స్టేడియం వరకు విజయయాత్ర నిర్వహిస్తారు. ఆ తర్వాత వాంఖడే స్టేడియంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి భారత జట్టుకు బీసీసీఐ ప్రైజ్ మనీ అందజేస్తుంది. టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టు రోడ్ షోకు పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పరేడ్, సన్మాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో క్రికెట్ అభిమానులు తరలిరానున్నారు. (NSD)

-----------------

## REV WIMBLEDON-MEN'S DOUBLES

వింబుల్డన్ టెన్నిస్‌లో భాగంగా.. గత రాత్రి లండన్‌లో జరిగిన పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లో... భారత క్రీడాకారుడు రోహన్ బోపన్న, ఆస్ట్రేలియా క్రీడాకారుడు మాథ్యూ ఎబ్డెన్ ల

జంట 7-5, 6-4 స్కోరుతో డచ్ ద్వయం శాండర్ ఆరెండ్స్, రాబిన్ హాస్ లపై విజయం సాధించారు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన సుమిత్ నాగల్, సెర్బియా క్రీడాకారుడు దుసాన్ లాజోవిక్‌లు 2-6, 2-6 తో స్పెయిన్ జోడీ పెడ్రో మార్టినెజ్, జౌమ్ మునార్ చేతిలో ఓడిపోయారు. (NSD)

-----------------

**SWATI MP-I 04.07.2024**

**DEFENCE-NCC**

Raksha Rajya Mantri Sanjay Seth flagged in triumphant expedition team of National Cadet Corps (NCC) Girl and Boy cadets to Mt Kang Yatse-II (Ladakh) at a ceremony held in New Delhi. Speaking on the occasion, the Minister praised the cadets for their outstanding accomplishment despite facing multiple odds like adverse weather conditions. Mr. Seth exhorted the cadets to take a leaf out of the Prime Minister's address to NCC Rally in 2022 when Prime Minister Narendra Modi had said that it was because of the training imparted by NCC that he was capable of fulfilling the responsibility towards the nation. The NCC Mountaineering Expedition team comprising 27 Girl and Boy Cadets, five Officers and 17 Permanent Instructors Staff successfully completed the expedition to Mt. Kang Yatse-II last month. The cadets managed the adverse effects of high altitude through rigorous training, acclimatization and medical support. While scaling the snow-laden summit, the cadets faced adverse weather conditions, heavy snowfall, strong winds and low temperatures which they surmounted with sheer perseverance, dedication and courage. <><><>

**CB/RAHISUDDIEN/0440**

**SWATI MP-I 04.07.2024**

**GOVT-SMART CITY MISSION**

The Government has said that one hundred cities have completed 90 per cent of its total development projects amounting to over one lakh 44 thousand crore rupees under Smart City Mission. The mission was launched in 2015 to promote cities that provide core infrastructure and decent quality of life to their citizens, clean and sustainable environment through application of smart solutions. The Housing and Urban Affairs Ministry said, the Mission has been getting multiple requests from some States and City government representatives, to grant some more time to complete the balance ten per cent projects. Taking cognizance of these requests, the

Ministry has extended the Mission period upto 31 March 2025 to complete these balance projects. It said, the balance 830 projects amounting to 19 thousand 926 crore rupees are also in advanced stages of completion. <><><>

**SWATI MP-I 04.07.2024**

**ADVANI-APOLLO**

Veteran BJP leader Lal Krishna Advani was admitted to the Apollo Hospital in New Delhi last evening. The hospital in a statement said, Mr Advani is stable and under observation of doctors.

Last week, the nonagenarian leader was admitted to New Delhi's All India Institute of Medical Sciences (AIIMS) due to old age-related health issues. He was discharged the next day. <><><>

**CB/ANAND/0416 CB/DIPENDRA/ANAND/0437**

**SWATI MP-I 04.07.2024**

**ARMY-AGNIVEER AJAY**

The Indian Army has issued clarification on emoluments to Agniveer Ajay Kumar. In a social media post, the Army said, out of the total amount due, family of Agniveer Ajay has already been paid 98 lakh 39 thousand rupees. It said, ex-gratia and other benefits amounting to approximately 67 lakh rupees, as applicable according to the provisions of the Agniveer Scheme, will be paid on Final Account Settlement shortly post due Police verification. The total amount will be around one crore 65 lakh rupees. The Army has re-emphasised that emoluments due to a fallen hero are paid expeditiously to the next of Kin of departed soldiers, including Agniveers.

The Indian Army clarification came in view of certain posts circulating on Social Media platforms that compensation has not been paid to the next of kin of Agniveer Ajay Kumar who lost his life in the line of duty. <><><> **DIPENDRA/0435**

**SWATI MP-I 04.07.2024**

**ASSAM-FLOOD**

In Assam, flood situation remains critical with over 16 lakh people reeling under the deluge across 29 districts. During the last 24 hours, eight more person lost their lives, taking the total number of flood related deaths in the state this year to 46. Three persons are reported to be missing. A total of 2800 villages of 105 revenue circles are affected due to flood and over 39,400 hectares of crop areas have been damaged across the state.

Chief Minister Himanta Biswa Sarma reviewed the flood situation with all the District Commissioners through Video Conferencing and directed them to expedite rescue and relief operations. The Chief Minister also directed the District Commissioners to conduct survey of flood affected people, as government has decided to release compensation amount before the 15th August. Mr Sarma also visited several flood affected areas in Kamrup district to take stock of the situation.

Flooding in the world Heritage site Kaziranga National Park, where 178 forest check post have been inundated, has triggered the migration of wild animals to the neighboring hills. The Park authorities issued traffic diversions to ensure the safety of animals. Movement of heavy commercial vehicles through the Park has been restricted.

The Brahmaputra, Barak and all their tributaries are flowing above danger level while river Burhidihing is flowing above the highest danger level. The flood has damaged 100 roads, 11 embankments and 14 bridges during the last 24 hours.

The State Government has opened 181 Relief camps and 334 relief distribution centres. National Disaster Response Force (NDRF) and State Disaster Response Fund (SDRF) teams have also been deployed for rescue and relief operations. <><><>

**CB/AMINUL/GUWAHATI/MAIL/0428 HRS**

**SWATI MP-II 04.07.2024**

**REV WIMBLEDON-MEN'S DOUBLES**

In Wimbledon Tennis, India's Rohan Bopanna and his Australian companion Matthew Ebden kicked-off their campaign with a victory over an all Dutch duo, Sander Arends and Robin Haase 7-5, 6-4 in the first round of Men's Doubles in London last night. Both the sets began with both pairs matching each other point for point, but second seeds Indian-Australian duo, held their nerves to secure a victory and made it to the next round. They will face German pair of Hendrik Jebens and Constantin Frantzen

However, India’s Sumit Nagal and his Serbian partner Dusan Lajovic suffered a straight-set loss in the opening round of Men’s Doubles. The pair lost to Spanish combination of Pedro Martinez and Jaume Munar 6-2, 6-2. Earlier, Sumit bowed out of the first round of the Men’s singles after losing to Miomir Kecmanovic of Serbia.

Today in Men's Doubles, India's Yuki Bhambri will be in action, along with French companion Albano Olivetti against Alexander Bublik and

Alexander Shevchenko of Kazakhstan. India’s N Sriram Balaji along with his partner Luke Johnson of Great Britain will be up against reigning French Open champions Mate Pavic of Croatia and Marcelo Arevalo of El Salvador in the opening round. <><><>

**CB/SUDHIR/NET/0407 HRS**

**SUDHIR :: KR NP-II 03.07.2024**

**NEPAL-MINISTERS RESIGN**

All the eight ministers representing the CPN-UML in the current coalition led by Prime Minister Pushpa Kamal Dahal Prachanda have resigned en masse. The ministers handed over their resignations to Prime Minister Prachanda earlier today.

Prior to this, Chairperson of CPN (UML) KP Sharma Oli had instructed the UML Ministers to resign. The secretariat meeting chaired by Oli on Tuesday had urged Prime Minister Prachanda to resign from his post within 24 hours to pave the way for a new government.

After Prime Minister Prachanda did not resign during the deadline, all UML ministers submitted their resignation collectively to the Prime Minister this afternoon.

Party chair Oli had also sent a letter to Prime Minister Prachanda withdrawing his party's support to the government, saying that the initiative to form a new government was taken with the aim of providing political stability with the formation of a government of national consensus.

**<><><>SWETA SINGH/KATHMANDU/MAIL/0253HRS.**

**SWATI:AASHISH MP-I 04.07.2024**

**EC-MAHA ASSEMBLY ELECTIONS**

In Maharashtra, ahead of the upcoming state Assembly polls, the Election Commission has announced the Special Summary Revision 2024. Under the program, the the Election Commission is focused on establishing polling booths in large housing societies.

The poll panel will appoint the presidents and secretaries of Cooperative Housing Societies as booth-level volunteers to update the electoral list. These volunteers are tasked with updating the names of eligible voters and removing names of residents who have left the society or deceased persons in the society. To establish a booth in the housing society, the society needs to contact the nearest Booth Level Officer. The society can also submit an application online on the Election Commission

website through the following Google forms.

The Chief Election Officer urged housing societies to take steps to establish voting booths in convenient and nearby locations for voters.

**JEEVAN BHAWASAR/MUMBAI/MAIL/0626 HRS**

**SWATI:AASHISH MP-I 04.07.2024**

**AMARNATH YATRA-JAMMU**

Another batch of 5,696 Amarnath pilgrims left the Yatri Niwas base camp in Bhagwati Nagar in Jammu this morning for Kashmir Valley amid tight secuirty in a cavalcade of 219 vehicles. Of these 1,591 males, 360 females, 5 children, 64 sadhus and 8 sadhvies left for Baltal base camp whereas 2896 males, 651, females, 5 children, 103 sadhus and 13 sadhvies left for Pahalgam base camp. From the two base camps in valley, they will proceed towards the holy cave shrine in the Kashmir Himalayas.

**RNU/JAMMU/MAIL/0616 HRS**

**SWATI:AASHISH MP-I 04.07.2024**

**JHARKHAND NEW CM-OATH**

Jharkhand Mukti Morcha (JMM) Executive President Hemant Soren will take oath as Chief Minister of Jharkhand on 7th of July. Chief Minister Champai Soren yesterday tendered his resignation from the post to Governor C P Radhakrishnan, paving the way for his predecessor to return as the Chief Minister. Following this, Hemant Soren staked claim to form the new Government. Hemant Soren had resigned from the Chief Minister's post on 31st of January this year, and was arrested by the Enforcement Directorate hours later in a money laundering case in connection with an alleged land scam. The decision to make Hemant Soren Chief Minister again was taken at the meeting of INDIA bloc MLAs comprising JMM, Congress and RJD.

**K.K LAL/JHARKHAND/MAIL/0602 HRS**

**SWATI MP-II 04-07-2024**

**UK ELECTIONS**

Millions of voters in United Kingdom are set to cast ballots in the crucial general elections today as the nation prepares to usher in a new Prime Minister. The voting will begin at 12:30 PM Indian Standard Time and will continue till 03:30 AM tomorrow. As soon as the voting finishes, the process of counting of votes will begin to decide the next Prime Minister of

the country. In late May, UK Prime Minister Rishi Sunak had announced a snap general election in a statement outside Downing Street, on a rain-soaked day as his Conservative Party was facing an uphill struggle to extend its 14 years in power. The main contest in the country is between Prime Minister Sunak's Conservative Party and his opponent Sir Keir of Labour Party. Both the parties held intense campaigning in past few days to woo the voters. This election is crucial as the voters will elect a new government and will also pass their judgement on Prime Minister Rishi Sunak's 20 months in office. Sunak's Conservative party has been in power in UK since 2005. Political analysts have suggested a historic election with the main opposition party, Labour, on course to usurp the Conservatives.

The voters across four constituent countries England, Northern Ireland, Scotland and Wales will cast vote on 650 parliamentary constituencies. In 2019, when general elections were conducted last time, a voter turnout of 67.3 per cent was recorded.

**CHIRAG/NET/0542 HRS**

**SWATI MP-I I 04.07.2024**

**REV INDIAN CRICKET TEAM-DELHI ARRIVAL**

The T20 World Cup title winning Indian cricket team arrived in Delhi from Barbados this morning to a rousing reception.

Fans were gathered in big numbers, cheering and clapping outside the international airport in the national capital to welcome the Men's cricket team and give them a warm reception. The team flew back from Barbados where the Summit Clash of the tournament was held. The departure of the Indian squad was delayed due to Hurricane Beryl.

The Indian squad is scheduled to meet Prime Minister Narendra Modi at his residence today before leaving for Mumbai.

Board of Control for Cricket in India (BCCI) Secretary Jay Shah informed that in Mumbai, the victorious team will take part in an open bus road show this evening. The victory procession will be held between 5 and 7 pm from Nariman Point to the Wankhede Stadium. It will be followed by a felicitation ceremony at the Wankhede Stadium where BCCI will present prize money to the Indian team. Police have made elaborate security arrangements for the road show of the T20 World Cup-winning Indian cricket team. Large number of cricket fans are expected to gather for the parade and the felicitation ceremony.

**ANUPAM/PH/CB/0644 HRS.**

<><><>